క్లుప్తంగా

పర్యావరణ స్పృహ కలిగి ఉండాలి



న్యూశాయంపేట: విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని విశ్రాంత అటవీశాఖాధికారి కాజీపేట పురుషోత్తం అన్నారు. హంటర్‌రోడ్డులోని జూపార్కులో జనవిజ్ఞాన వేదిక, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వేసవి సృజనోత్సవ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. వేదిక ప్రధాన కార్యదర్శి జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత బండారి రమేష్, వకుళాభరణం శ్రీనివాస్, తిప్పర్తి మురళీమోహన్, మహేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనరిక్ మందులే అమ్మాలి

ఎంజీఎం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో జనరిక్ మందులు మాత్రమే విక్రయించేలా చర్యలు చేపట్టాలని వినియోగదారుల ఫోరం సభ్యులు కోరారు. ఈమేరకు ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. చట్ట ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రిలోని మందుల దుకాణాల్లో జనరిక్ మందులే విక్రయించాల్సి ఉండగా బ్రాండెడ్ పేరుతో ఎక్కువ రేట్లకు విక్రయిస్తూ పేద రోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, కె.శ్రీనివాస్, ఈగ సత్యనారాయణ, సారంగం పాల్గొన్నారు.

హెచ్‌ఎం రాజేంద్రంకు సన్మానం



కాజీపేట: కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం మామిడాల రాజేంద్రంను ఎవర్ గ్రీన్ అసోసియేషన్ సభ్యులు గురువారం సన్మానించారు. ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాలలో 90శాతం ఫలితాలు రావడానికి కృషి చేసిన హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ నాసిర్, తదితరులు అభినందించారు. కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండలోజు కృష్ణమూర్తి, కుమారస్వామి, ఖాదీర్, చంద్రమౌళి, నర్సయ్య పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ సందర్శన



హన్మకొండ అర్బన్: నగరంలోని బాలసముద్రం హయగ్రీవాచారి కుడా మైదానంలో ఏర్పాటు చేసిన వాటర్ టన్నెల్ ఫిష్ మ్యూజియం ఎగ్జిబిషన్‌ను మల్లికాంబ మనోవికాస కేంద్రం పిల్లలు గురువారం సందర్శించారు. ఈమేరకు వారికి ఎగ్జిబిషన్ యాజమాన్యం ఉచిత ప్రవేశం కల్పించింది. అనంతరం పిల్లలకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు స్నాక్స్ అందించారు. ఎగ్జిబిషన్ యజమాని అస్లాం, మేనేజర్ ప్రసాద్, ఫిరోజ్, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల, కోడం కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

కేయూ లైబ్రరీ వద్ద అన్నదానం



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీ ఆవరణలో గత కొన్నినెలలుగా వివిధ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు జెండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ జెండా రమేష్, టీఎస్ జేఏసీచైర్మన్ డాక్టర్ బుర్రి ఉమాశంకర్, కేయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ ప్రేమ్‌సుందర్, కన్వీనర్ శ్రీశైలం, బాధ్యులు ఎల్లబోయిన చంద్రమోహన్, పుప్పాల ప్రవీణ్, అశోక్, రాజేష్, తిరుపతి, నితిన్, కిరణ్ పాల్గొన్నారు.

వాటర్ ఫ్రీజర్ బహూకరణ



వరంగల్ అర్బన్: క్రీడాకారుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వాటర్ ఫ్రీజర్ (డిస్పెన్సర్)ను బల్దియా ఇండోర్ స్టేడియం నిర్వాహకులకు క్లబ్ చార్టర్ అధ్యక్షుడు డాక్టర్ తాళ్ల రవి గురువారం బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ అప్పరాజు రాజు, కార్యదర్శి మాడిశెట్టి నరహరి, కోశాధికారి గుండేటి రమణయ్య, లయన్ మెంబర్లు కోదండపాణి, వంగరి వేణుగోపాల్, మాడిశెట్టి మహేష్, పోశాల సురేందర్, నవీన్, ఆర్కే రాజు, శేఖర్, వెంకట్, పెరుమాండ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

న్యూశాయంపేట: పరిసరాలను ప్రతీఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ సూచించారు. 36వ డివిజన్ చింతల్‌లో స్వచ్ఛ షహెర్‌లో భాగంగా త్రిపుల్ ఆర్ (రీసైకిల్, రీయూస్, రెడ్యూస్)పై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను ఇంటి పరిసరాల్లో వేయకుండా చెత్త కుండీలలో వేయాలని కోరారు. స్వచ్ఛనగరంగా మార్చేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

త్రిపుల్ ఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కరీమాబాద్: పనికిరాని వస్తువులు అందించడం కోసం గ్రేటర్ పరిధిలో ఏర్పాటు చేయనున్న త్రిపుల్ ఆర్ సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి సూచించారు. ఈమేరకు త్రిపుల్ ఆర్ సెంటర్ ఏర్పాటుపై డివిజన్‌లో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కరకు రాని పుస్తకాలు, దుస్తులు, ఇనుప సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులను త్రిపుల్ ఆర్ సెంటర్‌లో ఇవ్వాలని కోరారు. ఈనెల 20వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సేకరణ జరుగుతుందని చెప్పారు. సేకరించిన వస్తువులను మున్సిపల్ వాహనం తీసుకెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, సీఓ సునీత, ఆర్పీలు, ఓబీలు పాల్గొన్నారు. అలాగే, 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో త్రిపుల్‌ఆర్ సెంటర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.



ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ మేయర్, తదితరులు



కరీమాబాద్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆదర్శప్రాయుడు రామసురేందర్

కాశిబుగ్గ: అమరజీవి కామ్రేడ్ రామసురేందర్ ఆదర్శప్రాయుడని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాములు కొనియాడారు. ఏసీరెడ్డినగర్‌లోని పార్టీ కార్యాలయంలో రామసురేందర్ చిత్రపటానికి నాయకులు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన 22వ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ శివనగర్ ప్రాంతంలో గూడులేని నిరుపేదల కోసం అనేక భూపోరాటాలు చేసి గూడు కల్పించిన నాయకుడు రామసురేందర్ అని కొనియాడారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ కార్పొరేటర్‌గా గెలిచి తనకు వచ్చిన నిధులన్నింటిని పేదల అభివృద్ధికే కేటాయించి డివిజన్ అభివృద్ధికి రామసురేందర్ కృషి చేశారని గుర్తుచేశారు. సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, నలిగంటి రత్నమాల, ఎస్.బాబు, రామస్వామి, సాగర్, యాదగిరి, బషీర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న రాములు

‘బీజేపీ ఎంపీ’ని అరెస్ట్ చేయాలి

నయీంనగర్: మహిళా మల్లయుద్ధ క్రీడాకారుల (రెజ్లర్లు)పై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేసి, అతని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీఐటీయూ, ఐద్వా, గిరిజన సంఘం, డీవైఎఫ్‌ఐ, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కేయూ క్రాస్ జంక్షన్‌లో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి దీప, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వీరన్న మాట్లాడారు. కార్యక్రమంలో కుక్కముడి రవీందర్, వల్లెపు రాజు, లింగమూర్తి, వెంకన్న, రాజేష్, రవీంద్రచారి, సుధాకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, రమా, ఉమ, విజయ, తిరుపతి, సారయ్య, రమేష్, బాబురావు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

మాసశివరాత్రి ప్రత్యేక పూజలు



అభిషేకం చేస్తున్న అర్చకులు, భక్తులు

మడికొండ: మాసశివరాత్రి సందర్భంగా మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు రాగిచేడు అఖిలాష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించిన భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం యాగశాలలో గణపతి, రుద్ర హోమం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శేషభారతి, అర్చకులు పరాశరం విష్ణువర్ధనచార్యులు, పొరుపల్లి సత్యనారాయణశర్మ, మణిశర్మ, ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు భూపాల్‌రెడ్డి, ఓర్సు రాజు, సంధ్యారాణి, పెద్ది ప్రభాకర్, భక్తులు అద్దెంకి సురేష్‌బాబు - రజిని దంపతులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో రుద్రాభిషేకం

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో మహాన్యాస పూర్వక శత ఏకవిశంతి రుద్రాభిషేకాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4గంటల నుంచి 10గంటల వరకు 11 మంది పద్మ బ్రాహ్మణులు ఏకధాటిగా శత ఏకవిశంతి (121) రుద్రాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం కాశీ విశ్వేశ్వరుడికి అన్నపూజ చేసి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాల్లో బ్రాహ్మణులు గుండేటి రజినికుమార్, మార్త దీపక్, అంకం కళ్యాణ్, మార్త మోహన్, పెద్దూరి శ్రీనివాసులు, గుండేటి రాజేష్‌కుమార్, మోతుకూరి సారంగపాణి, పోరండ్ల శివ, జక్కని మణికృష్ణ, కోడం ప్రవీణ్, క్యాతం శివకుమార్, రాచర్ల రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయుడి ఆలయంలో హోమం

కాజీపేట: కాజీపేట జూబ్లీ మార్కెట్‌లోని దక్షిణ ముఖాంజయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు గురువారం హోమం నిర్వహించారు. ఎండ వేడిమి తగ్గి వరుణుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా పడేలా చూడాలని వరుణ హోమం చేశారు. పూజా కార్యక్రమంలో దేవాలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, వాసవి క్లబ్, వనిత క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించాలి



శిబిరంలో పాల్గొన్న వీసీ రమేష్, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: మొక్కలను నాటి పరిరక్షించాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ సూచించారు. క్యాంపస్‌లోని ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాక్ టీం ఈనెల 25, 26, 27 తేదీల్లో పర్యటించనున్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వలంటీర్లను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాద్, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రొఫెసర్ సమ్మయ్య, ప్రొఫెసర్లు అచ్చయ్య, నర్సింహారెడ్డి, డాక్టర్ స్వరూపరాణి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, శశిధర్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి పేరు తీసుకురావాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే

కాశిబుగ్గ: క్రీడల్లో రాణించి ఓరుగల్లుకు పేరు తీసుకురావాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గత నాలుగు రోజులుగా ఓ సిటీ స్టేడియంలో జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు గురువారం ముగిశాయి. జిల్లా క్రీడల అధికారి ఇందిర మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరిగిన క్రీడల్లో 361 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో 101మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడలు ఈనెల 22నుంచి 24వరకు ఓసిటీ స్టేడియంలో జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, బాబు, దిడ్డి కుమారస్వామి, ఓని భాస్కర్, ఉమామహేందర్, జోగి చంద్రశేఖర్, కోచ్‌లు సత్యవాణి, సుమన్, లింగమూర్తి, కుమారస్వామి, మహేందర్, మౌనిక పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

దేశాయిపేట: నగరంలోని దేశాయిపేటలో జర్నలిస్టుల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం సందర్శించి పరిశీలించారు.

విలీన గ్రామాల అభివృద్ధికి కృషి

మామునూరు: విలీన గ్రామాల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హామీ ఇచ్చారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో కార్పొరేటర్ గద్దె బాబు, సొసైటీ వైస్ చైర్మన్ సోల్తీ భూమాతతో కలిసి రోడ్లు, డ్రెయినేజీలను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలుంటే తన దృష్టికి వస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం, తమ కుమార్తె వివాహ శుభలేఖను గ్రామస్తులకు చల్లా ధర్మారెడ్డి, జ్యోతి దంపతులు అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంగెం జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, నిమ్మగడ్డ వెంకన్న, సుంకరి శివ, వేమన రెడ్డి, రాజగౌడ్, సోల్తీ నరేందర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న నాయకులు

మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య

ఖిలా వరంగల్: మైనార్టీ గురుకులాల్లో పేద ముస్లిం, మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తోందని ఖిలా వరంగల్ ఈద్గా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. వరంగల్ దూపకుంటరోడ్డులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీపాల అధ్యక్షతన ఈద్గా కార్యవర్గ ప్రతినిధులు సన్మానోత్సవం, అడ్మిషన్లపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ గురుకుల్లో వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. గురుకులాల్లో 5వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన, ఉచిత భోజన వసతులతో కూడిన సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో టెమ్రిస్ కౌన్సిలర్ మహ్మద్ సర్వర్ మొహియొద్దీన్, మహ్మద్ అజ్మత్, మాధవి, మాలతి, ఈద్గా ప్రతినిధులు చాంద్‌పాషా, హైమద్ ఖాన్, అమ్జద్, మహబూబ్ నాజ్, షర్ఫొద్దీన్, అమ్జద్ ఖాన్, కలీం తదితరులు పాల్గొన్నారు.



జబ్బార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

నేడు ‘మిల్లత్ రాబ్తా’ సదస్సు

న్యూశాయంపేట: నేటి రాజకీయ పరిస్థితులు - ముస్లింల పాత్ర అనే అంశంపై వరంగల్ మిల్లత్ రాబ్తా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రధాన వక్తగా కాజీపేట దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా గులాం అఫ్జల్ బియాబాని (ఖుస్రుపాషా) పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రమాదేవి

కరీమాబాద్: పర్యావరణ పరిరక్షణను ప్రతీఒక్కరు తమ బాధ్యతగా భావించాలని ఐసీడీఎస్ ఉర్సు సెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరీ లైఫ్ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీరు నిల్వ, రక్షిత మంచినీరు, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం వంటి విషయాలపై 41, 32వ డివిజన్లలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అవగాహన కల్పించారు. ఆరోగ్యం కోసం రసాయనిక మందులు వాడని ఆకుకూరలు, కూరగాయలను వినియోగించాలని సూచించారు. ఇంటి ఆవరణలో తులసి, అశ్వగంధ, నిమ్మ, కరివేపాకు లాంటి మొక్కలు పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రాధ, సునీత, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న పరిణయ వస్త్ర ప్రదర్శన

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని అశోకా హోటల్‌లో ఏర్పాటు చేసిన పరిణయ వస్త్ర ప్రదర్శన ఫ్యాషన్ ప్రియులు, మగువలను ఆకట్టుకుంటోంది. ఎగ్జిబిషన్ నిర్వాహకులు టీవీ రావు మాట్లాడుతూ ధరించే విధంగా దేశంలో పేరుగాంచిన వివిధ రకాల వస్త్రాలైన ఉప్పాడ, కలంకారీ, మంగళగిరి, ప్రింట్ చీరలు, సిల్క్ చీరలు, కాటన్, కాశ్మీర్, సిల్క్ బ్లౌజులు, టాప్స్ వస్‌గ్రాం గోల్డ్ జువెల్లరీ మొదలగునవి లభిస్తాయని తెలిపారు. ఈ వస్త్ర ప్రదర్శన ఈనెల 19వ తేదీతో ముగుస్తుందని పేర్కొన్నారు. వివరాలకు 94411 83981 నంబర్‌లో సంప్రదించాలని టీవీ రావు కోరారు.

సంక్షిప్తంగా

దంపింగ్ యార్డు పరిశీలన

మడికొండ: కాజీపేట మండలం మడికొండ శివారులో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు, పక్కనున్న టెక్స్‌టైల్ పార్క్‌ను గురువారం సాయంత్రం బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సందర్శించారు. డంపింగ్ యార్డుతో మడికొండ, రాంపూర్, ధర్మసాగర్ గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. టెక్స్‌టైల్ పార్కులో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు మిషనరీలు దెబ్బతింటున్నాయని యజమానులు అవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. యార్డును ఇక్కడినుంచి తరలించాలని డిమాండ్ చేశారు. మహేందర్, శివకుమార్, రమేష్, సునిల్, కిరణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

స్వేచ్ఛ జేఏసీ కరపత్రాల ఆవిష్కరణ

కాజీపేట రూరల్: రిటైర్డ్ ఎంప్లాయిస్ రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు అధ్యక్షతన స్వేచ్ఛ జేఏసీ కరపత్రాలను కాజీపేట రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పాల రవికుమార్ మాట్లాడుతూ ‘మతతత్వ సమాజం వద్దు మానవ సమాజాన్ని నిర్మించుకుందాం’ అనే నినాదంతో ఈనెల 21వ తేదీ సాయంత్రం హరిత గ్రాండ్ హోటల్లో స్వేచ్ఛ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ప్రేమ్‌కుమార్, సాగర్, రాజన్న, బాబు, బి.నరహరి, మేకమల్ల నరసింగరావు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు

హన్మకొండ చౌరస్తా: డ్రెయినేజీలో చెత్త నిండి మురుగు నీరు ఇళ్లలోకి వస్తోందని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, ఇళ్లల్లోకి మురుగునీరు వస్తున్న డివిజన్‌లోని కాపువాడ, గుండం ప్రాంతాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారులు స్పందించకపోవడంతో సొంత ఖర్చులతో ట్రాక్టర్, మిషన్ కట్టర్ తెప్పించి డ్రెయినేజీల్లోని చెత్తను తొలగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ 10వ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్‌యాదవ్, జవాన్ రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలలను కూలీ పనులకు తీసుకెళ్లొద్దు

హన్మకొండ: బాలలను కూలీ పనులకు తీసుకువెళ్లి బాల కార్మికులుగా తయారు చేయవద్దని చైల్డ్‌లైన్ జిల్లా టీం సభ్యుడు బిజ్జంకి ప్రభాకర్ అన్నారు. హనుమకొండ వడ్డెపల్లి చర్చి కూడలిలోని కార్మికుల అడ్డాలో కార్మికులకు చైల్డ్‌లైన్ కరపత్రాలు అందించి బాలల హక్కులు, రక్షణ, బాల కార్మికులపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాలికలకు ఆపద, సమస్యలు ఎదురైతే వెంటనే చైల్డ్‌లైన్ -1098 నంబర్‌కు కాల్ చేసి తక్షణ రక్షణ కల్పించాలని కోరారు.

మహిళా ప్రగతితోనే దేశ ప్రగతి



కాజీపేట అర్బన్: మహిళల ప్రగతితోనే దేశ ప్రగతి సాధ్యమని దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ చైర్మన్, విద్యావేత్త ఆసనాల శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండ హంటర్‌రోడ్డు న్యూశాయంపేటలోని సమత ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రాజకీయ విజ్ఞాన తరగతుల్లో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న మహిళల హక్కులు ఆచరణకు నోచుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో నాయకులు వస్కుల సైదమ్మ, సుకన్య, పుష్ప, రాగసుధ, సంధ్య పాల్గొన్నారు.

‘దళితబంధు’ను దళారుల పాలుచేయొద్దు

ఖిలా వరంగల్: దళితబంధు పథకాన్ని దళారుల పాలుచేయొద్దని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఎలేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు అర్హుల ఎంపిక మంత్రి క్యాంప్ ఆఫీసుల్లో కాకుండా గ్రామ సభలు పెట్టి నిర్ణయించాలని సూచించారు. సమావేశంలో జన్ను రవి, గుండె బంద్రి, రమేష్, మచ్చ సుధీర్, ఆరోగ్యం, సుప్రియ, యాకయ్య, మహేష్, దేవపాల, శంకర్, పైడి పాల్గొన్నారు.

మూతబడిన రైతు బజారును తెరిపించాలి

కాజీపేట: అధికారుల పట్టింపులేనితనం వల్ల మూతబడిన కూరగాయల రైతు బజారును తిరిగి తెరిపించడానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఫాతిమానగర్‌లో గతంలో రైతుబజారు నిర్వహించిన స్థలాన్ని కార్యకర్తలతో కలిసి గురువారం పరిశీలించారు. సమావేశంలో ఎండీ.చాంద్‌పాషా, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, కోవెల జీవన్ ప్రకాష్, గిరగాని హరిప్రసాద్, రణధీర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

‘యుబ్లడ్ యాప్’పై అవగాహన

హన్మకొండ చౌరస్తా: ప్రాణపాయ స్థితిలో రక్తదానం చేసేందుకు రక్తదాత, రోగికి మధ్య వారధిగా ‘యుబ్లడ్’ యాప్ పనిచేస్తుందని, ప్రతీఒక్కరు ఈ యాప్‌ను తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సీనియర్ సర్జన్ డాక్టర్ కూరపాటి రమేష్ కోరారు. హనుమకొండలోని కూరపాటి ఆస్పత్రిలో ‘యుబ్లడ్ యాప్’ లోగోను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్‌ను డాక్టర్ జగదీష్‌బాబు యలమంచిలి రూపొందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మందికి రక్తదాతల ద్వారా రక్తం అందించి ప్రాణాలను కాపాడారని వివరించారు.

‘ఇంటింటికి కార్పొరేటర్’ కార్యక్రమం ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ తూర్పుకోటలో సమస్యల పరిష్కారం కోసం ‘ఇంటింటికి కార్పొరేటర్’ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బోగి సురేష్, చందర్, కర్ణాకర్, సంగరబోయిన ఉమేష్, వాసుదేవ్, మురళి, సోమశేఖర్, రాజమల్లు, శ్రీనివాస్, అరుణ్, రాజన్, రాజేష్, కిషోర్, వేణు పాల్గొన్నారు.

కరెంట్, తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: ఎండలు మండుతున్నందున నేపథ్యంలో కరెంట్ కోతలు లేకుండా చూడాలని, అలాగే, తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి కోరారు. ఉష్ణోగ్రతలు పెరిగిన ప్రస్తుత తరుణంలో మరమ్మతులు, ఇతర కారణాలతో విద్యుత్ కోతలు విధించడం సమంజసం కాదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీరు చాలా ప్రాంతాలకు సరిగా అందడం లేదని తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

వరంగల్: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 ముసలమ్మకుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాశెట్టి కమలాకర్, పలువురు నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేశారు. ఈమేరకు వారికి హనుమకొండలోని స్వగృహంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి గురువారం ఆహ్వానించారు. యాక చారి, రచ్చ శ్రీకాంత్, సోమేశ్వర్, వడ్ల శ్రీను, వీరాచారి, కిష్టయ్య, రాజు, వడ్లకొండ తిరుపతి, సారంగపాణి, సురేందర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు

ఖిలా వరంగల్: హైదరాబాద్ నాగోల్‌లోని తెలంగాణ బీజేపీ ఓబీసీ సమ్మేళనానికి ఓబీసీ వరంగల్ జిల్లా మోర్చా ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం తరలివెళ్లారని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వెంకటేష్, కోట సతీష్, కోమాకుల నాగరాజు, శివప్రసాద్, యాదగిరి, సతీష్, రాజు పాల్గొన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

వరంగల్ చౌరస్తా: వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో గురువారం మజ్జిగను ఆలయ ప్రధాన అర్చకుడు లంక శివకుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జగన్మోహన్ శర్మ, పైడిపల్లి శ్రీనివాస్, తేజస్వి, సాగర్, విజయ, గుమ్మడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.